# శేరిలింగంపల్లి నియోజకవర్గానికి కౌంటింగ్ కేంద్రం

- ఇప్పటి వరకు పంపిణీ, స్వీకరణ మాత్రమే..
- ఇక గచ్చిబౌలి స్టేడియంలోనే ఓట్ల లెక్కింపు
- అధికారుల విన్నపానికి ఈసీఐ ఆమోదం



గచ్చిబౌలి స్టేడియం

మియాపూర్, అక్టోబరు 12 : రాష్ట్రంలోనే అతి పెద్దదైన శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటవుతున్నది. ఈ ఎన్నికల నుంచే ఈ కేంద్రం అందుబాటులోకి రానున్నది. ఈ మేరకు నియోజకవర్గ, జిల్లా అధికారుల విన్నపానికి కేంద్రం ఎన్నికల సంఘం సైతం ఆమోదం తెలిపింది. దీనిపై లిఖిత పూర్వక ఆదేశాలు సైతం వెలువడనున్నాయి. ఇటీవలే కేంద్ర ఎన్నికల సంఘం నగరంలో పర్యటించిన సందర్భంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు ప్రతిపాదనపై తగు చర్చ సైతం జరిగింది. అయితే ఎన్నికల సంఘం తాజాగా ఎన్నికలకు షెడ్యూల్‌ను ప్రకటించిన నేపథ్యంలో.. ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటుకు సైతం ఆమోదం తెలిపింది. ఇక్కడి శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి స్టేడియంలో ఓట్ల లెక్కింపును చేపట్టనున్నారు. రాష్ట్రంలోనే అతి పెద్ద నియోజకవర్గం సుమారు 7 లక్షల వరకు ఓటర్లు 622 పోలింగ్ కేంద్రాలున్న నేపథ్యంలో కేవలం శేరిలింగంపల్లి నియోజకవర్గ ఓట్లను మాత్రమే ఇక్కడ లెక్కించనున్నారు. ఇప్పటి వరకు రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరుగుతుండగా.. తాజాగా శేరిలింగంపల్లికి కౌంటింగ్ కేంద్రం మంజూరుతో ఇక ఓట్ల లెక్కింపు సైతం ఇక్కడే జరగనున్నది. నియోజకవర్గ ప్రాధాన్యత , పెద్ద ఎత్తున ఓటర్లు తదితర వివరాలను నియోజకవర్గ ఎన్నికల విభాగం అధికారులు జిల్లా అధికారుల ద్వారా కేంద్ర ఎన్నికల సంఘానికి కొద్ది రోజుల క్రితం లెక్కింపు కేంద్రం ఏర్పాటుపై ప్రతిపాదనలను పంపారు. దీంతో నియోజక వర్గ అధికారుల ప్రయత్నాలు సఫలం అయ్యాయి.

**గచ్చిబౌలి స్టేడియంలో..**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి స్టేడియంలో గడచిన మూడు దఫాలుగా జరిగిన ఎన్నికలకు ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రంగా కొనసాగుతూ వస్తున్నది. అత్యంత విశాలమైన స్థలంలో.. భారీ షెడ్లు, విశాలమైన గదులు అందుబాటులో ఉన్నాయి. సుమారు 4 వేలకు పైగా ఎన్నికల సిబ్బంది, పోలీసు బలగాలు, ఈవీఎం యంత్రాలు, ఎన్నికల సామగ్రి సులువుగా నిల్వ చేసుకునేలా వసతి ఇక్కడి స్టేడియంలో అందుబాటులో ఉన్నది. ఈ వివరాలన్నింటినీ పొందుపరిచిన నియోజకవర్గ ఎన్నికల అధికారులు కౌంటింగ్ కేంద్రానికి ప్రతిపాదనలను పంపారు. 622 పోలింగ్ కేంద్రాలకు చెందిన ఈవీఎంలను దూర ప్రాంతానికి తరలించటం కొంత భద్రత దృష్ట్యా క్లిష్టమనే ఆలోచనతో పాటు ఈవీఎంలను పటిష్టంగా భద్రపరిచేలా స్ట్రాంగ్ రూమ్‌లు సైతం స్టేడియంలో అందుబాటులో ఉన్నందున కౌంటింగ్ కేంద్రం ఏర్పాటును పరిశీలించాలని విన్నవించారు. అధికారులు పొందుపరిచిన అంశాలన్నింటిపైనా సంతృప్తి చెందిన ఈసీఐ ఇక్కడి గచ్చిబౌలి స్టేడియంలోనే ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణతో పాటు కౌంటింగ్‌కు ఆమోదాన్ని తెలిపింది. తద్వారా తొలిసారిగా నియోజకవర్గానికి కౌంటింగ్ కేంద్రం మంజూరై నియోజకవర్గం మరోసారి తన ప్రత్యేకతను చాటుకోనున్నది. ఈ విషయమై నియోజకవర్గ ఆర్‌వో శ్రీనివాసరెడ్డిని వివరణ కోరగా.. కౌంటింగ్ కేంద్రం ఏర్పాటుపై అధికారిక ఆదేశాలు వెలువడాల్సి ఉన్నదన్నారు.

# బీఆర్ఎస్‌లోకి భారీగా వలసలు

- అభివృద్ధిని చూసే చేరామంటున్న పలు పార్టీల నాయకులు
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి మల్లారెడ్డి
- బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



గుండ్లపోచంపల్లిలోని పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరిన జవహర్‌నగర్ కార్పొరేషన్‌కు చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్ కలెక్టరేట్/శామీర్‌పేట/మేడ్చల్ రూరల్,అక్టోబర్ 12:** రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పార్టీ కార్యాలయంలో గురువారం మంత్రి సమక్షంలో జవహర్‌నగర్ కార్పొరేషన్‌కు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు సుజాత, స్వర్ణలత, శివ కేశవులు, పద్మ, లత, మేఘమాలతో పాటు 50 మంది బీఆర్ఎస్‌లో చేరగా వారికి మంత్రి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలోఎక్కడా లేని విధంగా తెలంగాణలో సీఎం కేసీఆర్ అభివృద్ధి చేసి చూపించారని అన్నారు. అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలు నిర్విరామంగా అమలు కావడంతో పేదల జీవితాల్లో వెలుగులు నిండాయన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజవర్గ ఇన్‌చార్జి మహేందర్‌రెడ్డి, కార్పొరేషన్ మేయర్ కావ్య, కార్పొరేటర్లు లావణ్య సతీష్ గౌడ్, సతీష్‌కుమార్, బీఆర్ఎస్ కార్పొరేషన్ అధ్యక్షుడు కొండల్‌ముదిరాజ్, నాయకుడు రంగుల శంకర్, సుజాత, కవిత పాల్గొన్నారు.

● శామీర్‌పేట మండలం తుర్కపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నేతలు జీడిపల్లి జనార్దన్‌రెడ్డి, హరిబాబు, నర్సింగ్‌రావు, అభిలాష్, నర్సజీ, పెంటోజీ, మల్లేశ్, మనోజ్‌కుమార్, సురేశ్, చింకు బాబు, వెంకటేశ్, ఎల్లం, శివమ్, బాబు, నర్సింహారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, నారం రెడ్డి, వి.కుమార్‌యాదవ్, వర్ధన్ రాజు, పాషాలతో పాటు కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన 100 మంది నగరంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

● నాగారం మున్సిపాలిటీ రాంపల్లి 1వ వార్డులోని లక్ష్మి నగర్, వీఆర్ఆర్ కాలనీ, వీఎస్‌టీ తదితర కాలనీలకు చెందిన వివిధ పార్టీల నేతలు, మహిళలు మల్లారెడ్డి సమక్షంలో వాకి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కార్యక్రమంలో చైర్మన్ చంద్రారెడ్డి,పార్టీ నేతలు శ్రీధర్, మల్లేష్ యాదవ్,అంజయ్యగౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాములు, శ్రీనివాస్, సాయినాథ్‌గౌడ్, పెట్టయ్య, అశోక్ గౌడ్,కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు పతనం తప్పదు

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 12:** ప్రజలు తిరస్కరించిన పార్టీలు కాంగ్రెస్, బీజేపీ పార్టీలు అని, ఎన్నికల్లో ఆ పార్టీలకు పతనం తప్పదని మల్లారెడ్డి హెల్త్‌సిటీ చైర్మన్ చామకూర భద్రారెడ్డి అన్నారు. మండల పరిధి ఎదులాబాద్‌లో గురువారం జరిగిన బూత్ స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బీఆర్ఎస్ అత్యధిక మెజార్టీతో మళ్లీ అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ సాధిస్తుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే ప్రభుత్వానికి అండగా నిలుస్తున్నట్లు చెప్పారు. ప్రతి కార్యకర్త ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి చైతన్యపర్చాలని సూచించారు. ప్రతిపక్ష పార్టీలకు ఇప్పటికే భయం పట్టుకుందన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రమేశ్, ప్రధాన కార్యదర్శి కొండల్ రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ ధర్మారెడ్డి, నాయకులు భిక్షపతి గౌడ్, శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, సాయి కుమార్, అనంద్, రవి గౌడ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



శామీర్‌పేట మండలం తుర్కపల్లికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నేతలు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న దృశ్యం

## బీఆర్ఎస్ గెలుపునకు కార్యకర్తలు కృషి చేయాలి

**ఘట్‌కేసర్,అక్టోబర్12:** బీఆర్ఎస్ గెలుపునకు కార్యకర్తలు కృషి చేయాలని నియోజకవర్గ బీఆర్ఎస్ నేత చామకూర భద్రారెడ్డి అన్నారు. గురువారం ఘట్‌కేసర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బూత్ కమిటీల ఏర్పాటుపై బీఆర్ఎస్ ముఖ్య నాయకులు సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రారెడ్డి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఘట్‌కేసర్ చైర్‌పర్సన్ ముల్లి పావనీ జంగయ్య యాదవ్,బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,కౌన్సిలర్లు,నాయకులు పాల్గొన్నారు.

## పాటల సీడీని ఆవిష్కరించిన ఎమ్మెల్సీ కవిత



బాల బతుకమ్మ పాటల సీడీని ఎమ్మెల్సీ కవిత గురువారం సాయంత్రం ఆవిష్కరించారు. సాయి అలేఖ్య సమర్పిస్తున్న ఈ సీడీలో తెలంగాణ సంప్రదాయ పండుగైన బతుకమ్మ పాటలను పొందుపరిచారు. ఈ సందర్భంగా చిన్నారులను నిర్వహకులను ఎంపి కవిత అభినందించారు. ఈ కార్యక్రమంలో గొట్టి ముక్కల పాండురంగారావు, సాయి అలేఖ్య, అరుణ ఉపద్రష్ట తదితరులు పాల్గొన్నారు.

– మియాపూర్, అక్టోబర్ 12



## శంషీగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 'బతుకమ్మ'

కూకట్‌పల్లి మండలం శంషీగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ వేడుకలు కోలాహలంగా సాగాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింలు, ఉపాధ్యాయులు రామలక్ష్మి, సంధ్యారాణి, లతాశ్రీ, రమాదేవి, జ్యోతి, శ్రీదేవి, రమ, సదాలక్ష్మి, రవళి, సరిత ఉన్నారు.

– కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబర్12

## సేవే లక్ష్యంగా ఎన్ఎస్ఎస్ వలంటీర్లు కృషి చేయాలి




ఎన్ఎస్ఎస్ వలంటీర్ల సెలక్షన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న రామకృష్ణ

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 12:** ప్రజలకు సేవలు అందించడంతో పాటు అన్ని రంగాల్లో రాణించేలా చైతన్య పరిచేందుకు ఎన్ఎస్ఎస్ వలంటీర్లు నిరంతరం కృషి చేయాలని ఎన్ఎస్ఎస్ హైదరాబాద్ ప్రాంతీయ డైరెక్టర్ ఎం. రామకృష్ణ తెలిపారు. మండల పరిధి వెంకటాపూర్‌లోని అనురాగ్ యూనివర్శిటీలో ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో యూనివర్శిటీ స్థాయి ప్రీ రిపబ్లిక్ డే పెరేడ్ క్యాంపు ఎంపికలు గురువారం జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ హైదరాబాద్ ప్రాంతీ య డైరెక్టర్ ఎం. రామకృష్ణ, రాష్ట్ర ఎన్ఎస్ఎస్ సెల్ అధికారి గీత, ప్రాంతీయ డైరెక్టర్ కార్యాలయం సిబ్బంది సంజయ్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ మహిళా వలంటీర్ల ఎంపిక పరీక్షలు జరిగాయి. పట్టుదలతో కృషి చేస్తే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని చెప్పారు. యూనివర్శిటీ సీఈవో సూర్యదేవర నీలిమా, డీన్ విజయ కుమర్, ఎన్ఎస్ఎస్ సెల్ కోఆర్డినేటర్ మల్లేశ్ సెలక్షన్‌లో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌లు నవీన్, కిరణ్ కుమార్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ స్థాయి క్రీడలను విజయవంతం చేయాలి

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 12:** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలల(టీఎస్ డబ్ల్యుఆర్ఈఐఎస్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 9వ జోనల్ స్థాయి క్రీడా పోటీలను విజయవంతం చేయాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ నాగ కల్యాణి తెలిపారు. మండల పరిధి అంకుషాపూర్ ప్రిన్సిటన్ కళాశాలలోని తెలంగాణ సాంఘిక గురుకుల రెసిడెన్షియల్ జగద్గిరిగుట్ట పాఠశాలలో ఈనెల 13 నుంచి 4 రోజులు క్రీడా పోటీలు జరుగనున్నట్లు చెప్పారు. అండర్ 14, 17, 19 విభాగాల్లో బాలికలకు మాత్రమే పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ క్రీడల్లో 1020 మంది క్రీడాకారులు పాల్గొననున్నారని, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాతో పాటు యాదాద్రి జిల్లాలలోని 9 పాఠశాలలు, ఇంటర్ పాఠశాలలకు చెందిన మహిళా క్రీడాకారులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ రజని, లూయిస్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.